



# మనం

MANAM

చిత్తూరు । తిరుపతి

శనివారం 13 జూన్ 2026

4 పేజీలు





## ఎన్డీఏతో వికాసం - గొడ్డలి పార్టీతో విధ్వంసం



- ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధికి కొత్త నిర్వచన మంత్రి నారా లోకేష్

తిరుపతి జూన్ 12మనం న్యూస్:

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక దామినేడు వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలు మరియు ప్రజలకు హృదయపూర్వక అభివాదాలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రశాంతత నెలకొందని, గతంలో ఉన్నట్లుగా దాడులు, హత్యలు, రాజకీయ వేధింపులు, అసభ్య రాజకీయ సంస్కృతి ప్రస్తుతం కనిపించడం లేదన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా చంద్రగిరి గడ్డపై తాను చేసిన హెచ్చరికను గుర్తుచేస్తూ, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని అప్పటి ప్రభుత్వాన్ని హెచ్చరించానని, దేవుడితో పెట్టుకున్నవారి పరిస్థితి ఏమైందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు రాయలసీమ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని, తెలుగు గంగ, గాలేరు-నగరి

3లో



## కేంద్ర సాయాన్ని, ప్రధాని మోదీ చేయూతను

# మరువలేం

### నాడు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు... నేడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

- ఎమ్మెల్యేలు ప్రజా సేవకులే కానీ పెత్తందారులు కాదు
- 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి



తిరుపతి, జూన్ 12మనం న్యూస్: 2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గెలుపుగా కాకుండా... బాధ్యతగా భావిస్తూ పాలన మొదలు పెట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనపై ప్రజల్లో నమ్మకం కలిగింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన కొనసాగిస్తామని సీఎం వెల్లడించారు. శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గం దామినీడులో రెండేళ్ల పాలనపై జరిగిన విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం పేరుతో చేపట్టిన ఈ సభలో పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సుపరిపాలనలో భాగంగా అందిస్తున్న సేవలను సభావేదికగా చెప్పారు. ఇక రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటున్న కేంద్రం.. చేయూతనందిస్తున్న ప్రధాని మోదీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెండేళ్ల కాలంలో డబుల్ ఇంజిన్ సర్కార్ చేసిన ప్రగతిని వివరించడంతోపాటు... రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలపైనా అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. ఇక ప్రజా ప్రతినిధులు పెత్తందార్లుగా కాకుండా.. ప్రజా సేవకులుగా మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ఇచ్చిన పిలుపునకు మద్దతు పలికారు. 57 శాతం ఓట్ షేర్ తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. 164 సీట్లతో ఎన్డీఏకు అధికారాన్ని అందించారు. 2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్ర పునర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించాం. పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నాం. అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభం-వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం రూ.10 లక్షల కోట్ల అప్పుతో ముగిసింది. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారు. ఇన్వెస్టర్లను వెంటాడి వేటాడి తరిమేశారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారు. ప్రశ్నించిన ప్రజలను వేధించారు. నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పవన్ కళ్యాణ్ ను

3లో

## వరసిద్ధి దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న కుటుంబ సభ్యులు!



పూతలపట్టు జూన్ 12 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామివారినీ శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి. నాగరత్న కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం జ్ఞాపికను అందజేసిన చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపరింటెంట్ వాసు, కాణిపాకం ఎస్ఐ నరసింహులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రజలకు పంగనామాలు నగరిలో రోజా భారీ బైక్ ర్యాలీ

- సూపర్ సిక్స్ మేనిఫెస్టో దహనం



నగరి జూన్ 12 మనం న్యూస్:"వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరిలో మాజీ మంత్రి రోజా ఆధ్వర్యంలో, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్ సిపి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారని నిరసిస్తూ,ప్రజలకు పంగనామాలు పెట్టిన చంద్రబాబుకు వ్యతిరేకంగా రోజా పార్టీ నాయకులు, కార్యకర్తలకు నామాలు పెట్టి వినూత్న నిరసన తెలిపారు. అనంతరం ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే విధంగా నగరి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ చంద్రబాబు మోసపూరిత హామీలపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.అలాగే నగరి టవర్ క్లాక్ వద్ద చంద్రబాబు సూపర్ సిక్స్ హామీల మేనిఫెస్టో ప్రతులను దహనం చేస్తూ, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కిందని రోజమ్మ గారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ:ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేయడం చంద్రబాబు ప్రభుత్వానికి అలవాటైందని విమర్శించారు.సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను నమ్మించి ఇప్పుడు హామీలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల నమ్మకాన్ని వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు.

ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా


# వెన్నుపోటుకు రెండేళ్లు' అంటూ కూటమి ప్రభుత్వంపై ఆగ్రహ జ్వాలలు

- చంద్రగిరి క్లాక్ టవర్ నుంచి సాయిబాబా గుడి వరకు ర్యాలీలో హోరెత్తిన నినాదాలు
- వెన్నుపోటు ప్రభుత్వం మాకొద్దు అబద్దాల చంద్రబాబు మాకొద్దు: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



చంద్రగిరి జూన్12 మనం న్యూస్: కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చంద్రగిరిలో శుక్రవారం నిర్వహించిన 'వెన్నుపోటుకు రెండేళ్లు' భారీ నిరసన ర్యాలీ విజయవంతమైంది. చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. చిత్తూరు పార్లమెంట్ పరిశీలకుడు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీ పత్రాలను దగ్ధం చేశారు. 'చెట్టు మీద కొంగ.. చంద్రబాబు దొంగ', 'సూపర్ సిక్స్.. సూపర్ మోసం', 'వెన్నుపోటు ప్రభుత్వం మాకొద్దు', 'అబద్ధాల బాబు మాకొద్దు' అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాలు, ప్లకార్డులతో సాగిన ర్యాలీ స్థానికంగా ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా చవ్వా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రజల తరపున వైఎస్ జగన్ చేస్తున్న పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు పెరుగుతోందన్నారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఈ రెండేళ్లలో ఏమి చేశారని రెండేళ్ల సంబరాలు చేసుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. యువతకు నిరుద్యోగ భతి ఇచ్చారా..? ఆడబిడ్డ నిధి ఇచ్చారా..? సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వాన్ని సాగనంపే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. చివరగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, చంద్రగిరి నియోజకవర్గంలో గత రెండేళ్లుగా అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపించారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. భారీ జనసందోహం, ప్రభుత్వ హామీల పత్రాలు దహనం, హోరెత్తించిన నినాదాలతో చంద్రగిరిలో జరిగిన భారీ నిరసన ర్యాలీ జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి వైఎస్ఆర్‌సీపీ నేతలుహేమేంద్రకుమార్ రెడ్డి,మాదవరెడ్డి,లోకనాథం,చెంగల్ రెడ్డి,జనార్ధన్ యాదవ్,కరుణాకర్ ,కొటాల చంద్రశేఖర్,ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి,నంగా నరేష్ రెడ్డి, మునీశ్వర్ రెడ్డి,మోహన్, చిన్నియాదవ్,మల్లం చంద్రమౌళి రెడ్డి, మూలంబాబు,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి,వెంకటరత్నం,చెంగల్రాయులు,పిసిఆర్ ,శంకర్ యాదవ్,శివశంకర్ రెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,,హరిప్రసాద్ రెడ్డి,వైసిఆర్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మునుస్వామి యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పార్ధసారధి



తిరుపతి జూన్ 12 మనం న్యూస్: ప్రముఖ వైద్యుడు సిమ్స్ లో మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది డాక్టర్ మునస్వామి యాదవ్ కుటుంబాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార శాఖ మాత్యులు గొలుసు పార్థసారథి పరామర్శించారు. తిరుపతికి రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ పాలనపై నమ్మకం,సంక్షేమం, అభివృద్ధి ,బహిరంగ సభకు విచ్చేసిన మంత్రి కొలుసు పార్థసారథి బహిరంగ సభ అయినా అనంతరం డాక్టర్ మునస్వామి యాదవ్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్, తో కలిసి తిరుపతిలోని డాక్టర్ మునస్వామి ఇంటికి వెళ్లి మునస్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారిని మనో ధైర్యం నింపారు. కుటుంబానికి అండగా ఉంటామని ఏ సమస్యనైనా నాకు తెలియజేస్తే పరిష్కరించగలనని గట్టి హామీ ఇవ్వడం జరిగినది అలాగే డాక్టర్ మునస్వామి కుమారుడు హనీష్ కూడా డాక్టరే కనక మీ తండ్రి లాగే నువ్వు కూడా మనుషుల్ని సంపాదించుకోవాలని తండ్రి పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు . మంత్రి తో పాటు వాసుదేవ యాదవ్ సేవా సంఘం ఉపాధ్యక్షులు పట్టా జయరామ్ యాదవ్, ఉల్లిపాయల ముని మేఘనాథం, ప్రధాన కార్యదర్శి హేమంత్ కుమార్, యాదవ్ కోశాధికారి వెంకట రామచంద్ర యాదవ్, కార్య నిర్వాహక కార్యదర్శి భరణి యాదవ్, మునిస్వామి యాదవ్, విజయవాడ నుండి విచ్చేసినటువంటి రోడ్డ కృష్ణ యాదవ్, పెద్ద సంఖ్యలో స్కిమ్స్ ఉద్యోగులు , మునిస్వామి, బంధువులు పాల్గొన్నారు.

## కేంద్రం సహకారంతో 14 లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రఅభివృద్ధికి

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

తిరుపతి జూన్ 12 మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ రెండు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 14 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతిలో నమ్మకం సంక్షేమం అభివృద్ధి పై జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటనలో మరణించిన ఉద్యోగులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఎన్డీఏ కూటమి తరఫున ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 12 ఏళ్ళు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రస్తుతం రెండేళ్ల కాలంలో



3లో

### పంచాయితీ రాజ్ వ్యవస్థ నాయకులను

## తయారుచేసే ప్రజాస్వామ్య పాఠశాల

- రాబోయే తరాలు గర్వించే సమాజాన్ని నిర్మించడమే కూటమి ప్రభుత్వం సమిష్టి బాధ్యత : కొణిదెల పవన్ కళ్యాణ్



తిరుపతి జూన్ 12మనం న్యూస్: రాబోయే తరాలు గర్వించే సమాజాన్ని నిర్మించడమే ఓటమి ప్రభుత్వం సమిష్ఠ బాధ్యత అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘ పాలన, నాయకత్వం, అభివృద్ధి దిశగా దేశాన్ని ముందుకు నడిపించిన విధానాలను ప్రశంసించారు. ఎన్డీఏ కూటమి సమిష్టి కృషితో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో కూటమి ప్రభుత్వ సమన్వయ కృషి, అలాగే ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదంలో ప్రాణ నష్టం నేపథ్యంలో సభను వాయిదా వేసి మానవతా దృక్పథాన్ని చూపిన నాయకత్వాన్ని ఆయన అభినందించారు.2024 ఎన్నికల్లో ప్రజలు చూపిన తీర్పు ఒక రాజకీయ మార్పు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిందన్నారు. భయం, అహంకారం, అధికారం కేంద్రీకరణ వంటి అంశాలను ప్రజలు తిరస్కరించారని తెలిపారు. ప్రజలే అంతిమ నిర్ణేతలని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం కోసం కాకుండా బాధ్యత పంచుకోవడం కోసం ఏర్పడిందని పేర్కొన్నారు. జనసేన 21 సీట్లతో పోటీ చేసి ప్రజల నమ్మకంతో 100% స్ట్రైక్ రేట్ సాధించిందని, ఇది త్యాగం ప్రజల విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పెంచిన వృద్ధాప్య పింఛన్లు , మహిళలకు ఆర్థిక భరోసా , ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు మద్దతు పథకాలు , అన్నా క్యాంటీన్లు, విద్య మరియు యువత ఉపాధి అవకాశాలు లాంటి పథకాలు మాటలకే పరిమితం కాకుండా అమలు చేశామన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ముకేశ్ అంబానీ



తిరుమల, జూన్ 12, మనం న్యూస్:తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ దర్శించుకున్నారు. కుమారుడు అనంత్ అంబానీ, కోడలు రాధికాతో కలిసి ఆయన శ్రీవారి శుక్రవారం వేకుజామున అభిషేక సేవలో అభిషేక సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న అంబానీ కుటుంబం సభ్యులకు టీటీడీ ఈవో ఎం.రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వయంగా ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి శ్రీవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు



## శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

తిరుమల,జూన్ 12,మనం న్యూస్:ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ శుక్రవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ఆమెకు టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ ఆహ్వానించగా, అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు.దర్శనానంతరం రంగ నాయకులు మండపం వద్ద ఆమెకు పండితులు వేదాశీర్వచనం అందించగా ఈవో, అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పూతలపట్టు వైసిపి పార్టీలో అంతర్గత విభేదాలు–!

పూతలపట్టు జూన్ 12 మనం న్యూస్ పూతలపట్టు నియోజకవర్గం స్థాయిలో నియోజకవర్గ కేంద్రమైన పూతలపట్టులో నిర్వహించిన వైసీపీ కార్యక్రమానికి పలువురు సీనియర్ నేతలు కనుమరుగయ్యారు. రాష్ట్రం వైసీపీ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. పూతలపట్టు మండలంలో వైసిపి అంతర్గత విభేదాలు వలన వైసిపిమండల కన్వీనర్ తో పాటు పలువురుసీనియర్ నాయకులను చెప్పుకుంటున్న పలువురు కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది .దీంతో పూతలపట్టలో వైసీపీలో అంతర్గత వివాదాలు ఉన్నట్లు తెలుస్తోంది రాష్ట్రం అధిష్టానం పిలుపునిచ్చిన మండలంలోని పలువురు సీనియర్ నేతలు కార్యక్రమంలో కనిపించకపోవడం చర్చగా మారింది. ఏదేమైనా మండలంలో వైసీపీ పార్టీ కి మునగడ లేకుండా పోతుందేమోనని పరువు ర కార్యకర్తలు నాయకులు చర్చించుకుంటున్నారు . అంతర్గత విభేదంసుమారు సంవత్సరం కాలంగా జరుగుతున్నప్పటికీ నేడు వారి బండారం బయటపడింది. కొంతమంది వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరడం కోసమే వాళ్ళు మండలంలో వైసీపీ పార్టీని నాశనం చేయడానికి చూస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. నాయకులు లేకపోయినా కార్యకర్తలు పార్టీ కోసం అండగా వస్తామని కార్యక్రమానికి వచ్చిన పదవులు తెలియపరిచారు. ఎన్నికల సమయం దగ్గర పడే కొద్దీ పదవులు కావాలి లేదంటే పార్టీకి దూరంగా ఉండాలి అలాంటి నాయకులు వైసిపి పార్టీని వదిలి వెళ్లిపోతే మండలంలో వైసీపీ పార్టీ బాగుపడుతుందని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు అలాంటి వారు ఉన్నంతకాలం పార్టీకి వెన్నుపోటు తప్ప మంచి చేసేవారు కాదని పలువురు ఆపోతున్నారు. చంద్రబాబు నాయుడు వెన్నుపోటుకు రెండేళ్లు అంటున్నారు. వైసీపీలోనే మండలంలోని సీనియర్ నాయకులు వైసిపి పార్టీనివెన్నుపోటు పొడవడానికి కంకణం కట్టుకున్నారని పలువురు చెబుతున్నారు వైసిపి పార్టీని ముందుకు తీసుకువెళ్లకపోయినా పరవాలేదు కానీ పార్టీకి వెన్నుపోటు పొడిచే మండలంలోని ఈ సీనియర్ నాయకులు వ్యాపారం చేసుకుని ఉంటే పార్టీకి మంచిదని పలువురు బహిరంగ విమర్శిస్తున్నారు. పదవుల కావాలి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలి ఇలాంటి నాయకుల వల్ల పార్టీ నష్టపోవడం జరుగుతుందో తప్ప మేలు జరిగే పరిస్థితి లేదని పలువురు చర్చించుకుంటున్నారు.

## మామిడి రైతులను ఆదుకోవాలి

- మల్లం చంద్రమౌళి రెడ్డి



చంద్రగిరి జూన్12 మనం న్యూస్: మామిడి పంటకు గిట్టుబాటు ధర లేక చిత్తూరు జిల్లా మామిడి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మల్లం చంద్రమౌళిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం చంద్రగిరి లో వెన్నుపోటు రెండేళ్లు నిరసన ర్యాలీ నియోజకవర్గ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అధ్వర్యంలో జరిగింది అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో చంద్ర మౌళి రెడ్డి మాట్లాడుతూ పంట సాగుకు భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులకు ప్రస్తుతం మార్కెట్ లో టన్ను 4వేల రూపాయలు అమ్మతోంలని రైతుఎలా బ్రతకాలి అన్నారు.సరైన ధర లభించడం లేదని, దీంతో మామిడి రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎప్పుడు మామిడికి గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. వెంటనే జోక్యం చేసుకుని మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతులకు అవసరమైన మద్దతు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను గుర్తించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు, ధరల స్థిరీకరణ చర్యలు చేపట్టి మామిడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వైఎస్సార్ సిపి నాయకుడు సూరి జన్మదిన వేడుకలు



చంద్రగిరి జూన్ 12 మనం న్యూస్:వైఎస్సార్ సిపి నాయకుడు సూరి జన్మదిన వేడుకలను చంద్రగిరిలో ఘనంగా నిర్వహించారు.సూరి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేపమసి శాలువాతో సన్మానించారు.ఈ జన్మదినం వేడుకల్లో వైఎస్సార్ సిపి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి,జిల్లా రైతు విభాగం అధ్యక్షులు చంద్రమౌళి రెడ్డి తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గల్ఫ్ లో చిక్కుకున్న భారతీయ నావికుల రక్షణకు కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలి

- ఎంపీ గురుమూర్తి

తిరుపతి, జూన్ 12 : గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న భద్రతా పరిస్థితుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతీయ సముద్ర కార్మికుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, కేంద్ర పోర్టులు, నౌకాశ్రయాలు మరియు జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌లకు లేఖలు రాశారు.ఒమన్ గల్ఫ్ ప్రాంతంలో జరిగిన క్షిపణి/డ్రోన్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖపట్నం జిల్లాకు చెందిన భారతీయ నావికుడు సురేష్ పట్నాల మృతదేహాన్ని త్వరితగతిన స్వదేశానికి తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. అలాగే ఆయన కుటుంబానికి అందాల్సిన బీమా, పరిహారం, సంక్షేమ ప్రయోజనాలు, ఇతర చట్టబద్ధ హక్కులు త్వరగా అందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుని భార్య, ఇద్దరు చిన్నారులకు విద్యా సహాయం, ఉపాధి, దీర్ఘకాలిక సంక్షేమ మద్దతు కల్పించాలని సూచించారు.అదేవిధంగా ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ పోర్టు సమీపంలో సాంకేతిక లోపం కారణంగా నిలిచిపోయిన ఎంవీ పాస్కల్ నౌకలో 13 మంది భారతీయ సిబ్బంది చిక్కుకుపోయారని, వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నలుగురు నావికులు ఉన్నారని లేఖలో ప్రస్తావించారు. ఆహారం, తాగునీరు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కొరతతో పాటు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.చిక్కుకుపోయిన సిబ్బందితో భారత రాయబార కార్యాలయం తక్షణం సంప్రదింపులు జరపాలని, అవసరమైన ఆహారం, నీరు, మందులు మరియు ఇతర మానవతా సహాయాన్ని అందించాలని, సురక్షితంగా స్వదేశానికి తరలించేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కుటుంబాలకు పరిస్థితులపై నిరంతర సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు హామీలు మోసాలుగా మిగిలిపోయాయి -!

- రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది -!
- సూపర్ సిక్స్ అన్నారు పక్కన పడేశారు-!
- వైసీపీ సమన్వయకర్త డాక్టర్- సునీల్ కుమార్







పూతలపట్టు జూన్ 12 మనం న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు మోసాలుగా మిగిలిపోయాయని రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని సూపర్ సిక్స్ పథకాలను చెప్పి పక్కన పడేశారని పూతలపట్టు నియోజకవర్గం వైసిపి పార్టీ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ తెలుగుదేశం ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. వైయస్సార్సీపిపార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమాన్ కరుణాకర్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం ఉదయం నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు అంతా కలిసి శాంతియుతంగా ప్రభుత్వ ఆలంబిస్తున్నవ్యతిరేక విధానాలు ఎండ కడుతూ భారీ స్థాయిలో పూతలపట్టు నియోజకవర్గం కేంద్రంలో అధిక సంఖ్యలో చేరుకున్నారు.ఇందులో భాగంగా " వెన్నుపోటుకు రెండేళ్ళు " అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పూతలపట్టు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సమన్వయకర్త డాక్టర్! సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పూతలపట్టు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం సర్కిల్ నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు శాంతియుతంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పూతలపట్టు కు చెందిన రాష్ట్ర వైసీపీ మేధావుల సంఘం కార్యదర్శి పూతలపట్టుజగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోభారీ స్థాయిలో జన సమీకరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆడబిడ్డ నీది, నిరుద్యోగ భృతి, ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాల కావస్తున్నప్పటికీ ఇంతవరకు దాని ప్రస్తాపనేఎత్తలేని ఈ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలించే హక్కు లేదన్నారు .సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టాక ఇప్పుడు ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆయన అన్నారు. రెండు సంవత్సరాల పూర్తయినప్పటికీ ఏ ఒక్కరికి కూడా పక్కా గృహాలు, కానీ కొత్త పెన్షన్లు , వికలాంగుల పెంచెను,తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, ఇస్తానని చెప్పి మాట మారుస్తూ డబ్బు లు లేదంటే కళ్ళు బొల్లె మాటలు చెబుతున్నారుతప్ప అసలు రాష్ట్ర ప్రజలకు ఆయన చేసింది ఒరిగింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం రాష్ట్ర ప్రజల కోసమే శ్రమించాడని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర వైసిపి మేధావుల సంఘ కార్యదర్శి పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నెలకు 3 వేలు రూపాయలు ఇస్తామన్నారు3 వేలు మాటలు దేవుడు ఎరుగు వాళ్లకు హక్కు రైట్ ఫుల్ గా రావాల్సిన ఉద్యోగాలను సైతం ఇవ్వకుండా లాక్కుని స్కాములు చేశారన్నారు. అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ సూపర్ సెవెన్ అని పక్కన పడేసారన్నారు .బాబు పాలనలో రైతులు అన్ని విధాలుగా నష్టపోయారన్నారు మహిళలు నాశనం అయిపోయారు అన్నారు. యువత ఆశలను నిర్లక్ష్యం చేసారని దగాపడ్డ ప్రజలు న్యాయం చేయనప్పుడు ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు అని ఎద్దేవా చేశారు ప్రభుత్వం తప్పులు చేస్తున్నప్పుడు ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి చేసింది శూన్యమన్నారు . మాజీ ఎమ్మెల్యే దళిత కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం గోల్మాల్ ప్రభుత్వం ఎంతోమంది విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని చంద్రబాబు పాలనలో డీఎస్సీ పూర్తిగా విరుద్ధంగా సాగిందని ఆమె అన్నారు. డీఎస్సీ ఎప్పుడు నిర్వహించిన జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రక్రియ జరిగేదని ప్రస్తుతం డీఎస్సీ కలెక్టర్ ఒక మెరిట్ ఫలితాలు లేవు మార్కులు ఆధారం, కట్అప్ మార్కులుప్రదర్శన లేవు ఉద్యోగులకు సంబంధించి పోటీ పరీక్షలు రాకుండా హనుమంతుడు ఎమ్మెల్యేలు చెప్పిన వారికి ఉద్యోగాలు కట్టబెడుతున్నారు తప్ప సామాన్య యువతకు మొండి చెప్పారన్నారు.ముఖ్యంగా పబ్లిక్ సర్వీస్ కమిషనర్ పరిశీలిస్తే పాదదర్శకంగా మెరిట్ జాబితాను ప్రకటిస్తారని ఆనన్నారు. అధికారంలోకి రాగానే మొదటి సంతకం డీఎస్సీ పై పెడతానని చెప్పిన చంద్రబాబు అదే యువతకు కన్నీళ్లు తెప్పిస్తున్నారని ఆమె అన్నారు. మొదటి సంతకంపెట్టి దగా చేశారని యువతను కన్నీళ్లు పెట్టేస్తున్నారు అన్నారు. అనంతరం మాజీ జెడ్పీ చైర్మన్ కుమార్ రాజా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మోసాలకు మిగిలిపోయిన డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ లేకుండానే కబుర్లు చెబుతున్నారు. ఎందుకు మాయ చేసారని ఆయన ప్రశ్నించారు .ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకలు జాబ్ జాన్ పూతలపట్టు నియోజకవర్గం బుచ్చిరెడ్డి, మోహన్ రెడ్డి ,రామచంద్ర రెడ్డి, 5

# ప్రజల విశ్వాసానికి కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచి రెండేళ్లు!

- కూటమి ప్రభుత్వానికి.రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెప్తారు
- రాష్ట్ర ప్రజల కోసం చేసింది ఏమీ లేదు కూటమి ప్రభుత్వం..

బంగారు పాల్యంపూతలపట్టు జూన్ 12 మనం న్యూస్. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త డా సునీల్ కుమార్ .ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ, మానవహారంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజా ఆగ్రహం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గంలోని వైయస్ ఆర్ సీపీ 05 మండలముల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు... న్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో యువత, మహిళలు, రైతులు, విద్యార్థులు, పేదలకు అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి . హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిలిపివేసి, రెండేళ్లలోనే భారీ అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందన్నారు. డీఎస్సీ నియామకాలలో అక్రమాలు, రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, మహిళలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, నిరుద్యోగ యువతను మోసం చేయడం, రాయలసీమ నీటి హక్కులను నిర్లక్ష్యం చేయడం, ప్రజల సమస్యలు ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకు ఈ పోరాటం కొనసాగుతుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచిపోవచ్చు ఏమో కానీ ప్రజలు మాత్రం మర్చిపోలేదని ప్రజా తీర్పు తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు. బంగారుపాలెం రామచంద్రారెడ్డి. ఐరాల బుజ్జి రెడ్డి. యాద మరి ధనుంజయ రెడ్డి. తవణంపల్లి హరి రెడ్డి. పూతలపట్టు కన్వీనర్. మాజీ జడ్పీ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా. మాజీ ఎమ్మెల్యే లలితా థామస్.. వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. పాలాక్షి రెడ్డి. తిమ్మోజి పల్లి.వైయస్సార్ పార్టీ. మాజీ సర్పంచి ప్రకాష్ రెడ్డి.వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వైయస్సార్ పార్టీ యువ నాయకుడు బంగారుపాలెం మండలం యువత అధ్యక్షులు గజేంద్ర. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా. సోషల్ మీడియా మిధున యువసేన అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. వైయస్ఆర్ పార్టీ యువ నాయకుడు కొత్తపల్లి మహేంద్ర. తుమ్మ కుప్పం మాజీ సర్పంచి కుమారుడు వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మంజు. ఎంపీపీ అమరావతి. మైనార్టీ నాయకులు షాకీర్. ఖాదర్ బాషా. రఘుపతి రాజు. రఘు. ఎంపీటీసీ హేమచంద్ర.పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పలువురు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రజలు బాగుపడాలంటే జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలి

- కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై ప్రజా ఆగ్రహం ---!
- పూతలపట్టులో కదం తొక్కిన వైసిపి--!
- వైసిపి రాష్ట్ర మేధావుల సంఘం కార్యదర్శి పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి.





పూతలపట్టు జూన్ 12 మనం న్యూస్:రా ష్ట్ర ప్రజలు బాగుపడాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని వైసిపి రాష్ట్ర మేధావుల సంఘ కార్యదర్శి పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు .రాష్ట్ర అధిష్టానం వైసీపీ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం రాష్ట్రం మొత్తం మీద ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఐదు మండలాలకు సంబంధించి వైసీపీ కార్యకర్తలు నాయకులు కన్వీనర్లు అందరూ పూతలపట్టు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేస్తూర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయం నందు వినతిపత్రం సమర్పించారు. అనంతరం పూతలపట్టు వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైసిపి రాష్ట్ర మేధావుల సంఘం కార్యదర్శి పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో యువత, మహిళలు, రైతులు, విద్యార్థులు, పేదలకు అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిలిపివేసి, రెండేళ్లలోనే భారీ అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందన్నారు. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూడీఎస్సీ నియామకాలలో అక్రమాలు, రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, మహిళలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, నిరుద్యోగ యువతను మోసం చేయడం, రాయలసీమ నీటి హక్కులను నిర్లక్ష్యం చేయడం, ప్రజల సమస్యలు ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు. మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా మాట్లాడుతూప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకు ఈ పోరాటం కొనసాగుతుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచిపోవచ్చు ఏమో కానీ ప్రజలు మాత్రం మర్చిపోలేదని ప్రజా తీర్పు తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. వైసిపి ర్యాలీ సందర్భంగా పూతలపట్టు ఇన్చార్జి సిఐ రామచంద్ర భార్య బంధువులు వస్తే ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో బుజ్జి రెడ్డి మోహన్ రెడ్డి రామచంద్రారెడ్డి ఆర్ రెడ్డి ధనుంజయ రెడ్డి అయిదు మండలం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

### శ్రీకాళహస్తిలోవైకాపా ఆధ్వర్యంలో

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు'' నిరసన ర్యాలీ.

శ్రీకాళహస్తి, జూన్ 12,మనం న్యూస్. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన జ్వాలలు మిన్నంటాయి.శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సారథ్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అనే నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.ఈ భారీ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి పార్లమెంట్ ఎంపీ మద్దెల గురుమూర్తి , ఎమ్ ఎల్ సి సిపాయి సుబ్రమణ్యం తదితరులు హాజరై సంఘీభావం ప్రకటించారు. నిరసన కార్యక్రమం స్థానిక పాత రామసేతు వంతెన (పాత బ్రిడ్జి) వద్ద అత్యంత భారీ జనసందోహం నడుమ ప్రారంభమైంది. అక్కడ నుంచి వైఎస్సార్సీపీ ప్రముఖ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలతో కలిసి వైయస్సార్ సర్కిల్ వరకు భారీ ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు.కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసిన అన్యాయాలను, ఇచ్చిన హామీలను గాలికొదిలేసి వెన్నుపోటు పొడిచిన తీరుపై నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పార్లమెంట్ పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,జడ్పిటిసి సంధ్యా, ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి,కొగిలి సుబ్రహ్మణ్యం, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,కిషోర్ రెడ్డి,గంగారి రమేష్,కునాటి రమణయ్య యాదవ్, పగడాల రాజు,సిరాజ్ బాషా, కంట ఉదయ్ కుమార్, రేణిగుంట ప్రభాకర్, కోవి చంద్రయ్యః నాయుడు,కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,పఠాన్ ఫరీద్, శ్రీ వారి సురేష్,గోరా,మున్నా రాయల్,బుల్లెట్ జై శ్యామ్ రాయల్,కోలూరు హరి నాయుడు,పులి రామచంద్ర, శివ కుమార్ యాదవ్, ఫజల్, నాగేష్,పెరమాల్ చౌదరి, ఆర్కాడ్ శేఖర్ , డాక్టర్ శంకర్, ఆర్కార్డు ముత్తు, బాబు, మొగరల గణేష్, జనార్దన్ యాదవ్, అప్పిని సుధాకర్, ముని కృష్ణారెడ్డి, చింతా రాజేంద్ర, వెంకీ,ఆరిఫ్, ఎక్స్ కౌన్సిలర్ మహబూబ్ బాషా, ఎక్స్ కృష్ణ,గఫూర్, శివకుమార్ యాదవ్,కామి వెంకటేశ్వర, , సుమతమ్మ, సాగర్ బి, షర్మిల ఠాగూర్, ముని లక్ష్మి, మాధవి, రాజేశ్వరి, భారతి, శంకర్, కిరణ్,అస్లాం, కొట్టే శరవణ, బాలిశెట్టి శేఖర్, ఆర్ అట్ల రమేష్, జూమ్లేష, ఖాదర్ బాషా, గౌస్ బాషా,జిలాని,జీవికే రెడ్డి, రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి,కుమార్,గంగయ్య,మునిశేఖర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, పర్వీన్, గిరి,షబ్బీర్,ఖాదర్,ఖదీర్, శేషారెడ్డి,కన్నయ్య,లతా, శశికిరణ్, మోహన్, శీను, అలీ భాష, మనీ నాయుడు,భాస్కర్, శ్రీరాముల్ రెడ్డి, గెరటారెడ్డి,శంకరయ్య, హరి నాయుడు,చింతా రాజేంద్ర, రఘురామయ్య, రఘునాథ రెడ్డి, సురేష్ రెడ్డి, జగదీశ్వరయ్య, గంగాధరం, సుబ్బయ్య, వెంకీ, భాస్కర్,అలయ్య, గిరి రెడ్డి, ఆనంద్, సుబ్రహ్మణ్యం నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్, తిరుపాల్, శ్రీనివాసులు, ప్రసాద్, సాయిబాబా నాయుడు, పెరుమాల్ రెడ్డి,మునిరాజ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి,రంగినేని చెంచయ్య నాయుడు, వైస్ ఎంపీపీ అక్కుపల్లి భానుమూర్తి యాదవ్, చంద్ర రఘునాయుడు వయ్యాల మనోహర్ రెడ్డి చెలికం నాగరాజు రెడ్డి, చెర్లోపల్లి వెంకటేశ్వర నాయుడు, ఓబులాయ యపల్లి మాజీ సర్పంచ్ పోలి రెడ్డి, అక్కుర్తి మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాద మాల వెంకట్ రెడ్డి,





## యోగ మానసిక ఉల్లాసానికి తోడ్పాటునిస్తుంది

పూతలపట్టు జూన్ 12 మనం న్యూస్: యోగ మానసిక ఉల్లాసానికి తోడ్పాటు నిస్తుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ పేర్కొన్నారుశ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ప్రధాన దేవాలయం ఆలయ మాడా వీధుల నందు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు యోగాంధ్ర ఉత్సవాల్లో భాగంగా చిత్తూరు జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అధికార యంత్రాంగం సిబ్బంది, ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గజాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ చైర్మన్ మణి నాయుడు డిఆర్ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాస్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఆలయ ఏఈఓ, సూపర్డెంట్లు, కాణిపాకం ఎస్.ఐ దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ యాదవ్‌ను అభినందించిన నారా లోకేష్



తిరుపతి రూరల్ జూన్ 12 మనం న్యూస్: తిరుపతిలో జరిగిన రెండేళ్ల పాలన నమ్మకం,సంక్షేమం,అభివృద్ధి,భారీ భహిరంగ సభ విజయవంతానికి కృషిచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహయాదవ్ ను తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అభినందించారు.సభ సక్సెస్ కోసం మీ కృషి అభినందనీయమని ఈ సందర్భంగా లోకేష్ నరసింహ యాదవ్ ను భుజముతట్టి అభినందనలు తెలిపారు.

## యోగా పోటీల్లో పాల్గొనండి.



యోగాంధ్ర లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న యోగా పోటీల్లో ఔత్సాహికులు పాల్గొనాలని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక కచ్చాపి ఆడిటోరియం నందు యోగా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యోగాలో వ్యక్తిగత ప్రదర్శన, ఆసన ప్రదర్శన, ప్రాణాయామ ప్రదర్శన, బృంద ప్రదర్శన, సమన్వయ సమూహ యోగా, కళాత్మక యోగా పోటీల్లో యోగా గీతం, జ్ఞాన ఆధారిత పోటీల్లో యోగా క్విజ్, యోగా నినాదం, యోగా వ్యాసం, యోగా లఘు చిత్రం, యోగా ఫోటోగ్రఫీ లపై పోటీలు ఉంటాయని తెలిపారు. 10నుండి 18 సంవత్సరాల వయసు వారు జూనియర్స్ గా, 19 నుండి 35 మధ్య వయసు వారిని యవ్వనస్థులు గా, 36 సంవత్సరాల పైబడిన వారిని సీనియర్స్ గా పరిగణించి పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ఆయా విభాగాల్లో ఔత్సాహికులైన వారు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## సుపరిపాలన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లిన - సుగుణావతి.

● బిజెపి మహిళా నాయకురాలు సుగుణావతి యాదవ్ చెరుకుల



తిరుపతి మే 12 మనం న్యూస్ : భారత ప్రధాని మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన ప్రగతిని ప్రజల్లెకి తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యంగా సుగుణావతి చెరుకుల ఆధ్వర్యంలో దామినేడు ఇండియన్ పెట్రోల్ బంక్ నుండి సభాస్థలికి భారీగా ర్యాలీ నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ దిశా నిర్దేశంతో, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామాజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సీనియర్ మహిళా నాయకురాలు సుగుణవతి చెరుకుల సమక్షంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.మోడీ నాయకత్వంలో 12 సంవత్సరాల లో జరిగిన అభివృద్ధి కూటమి ప్రభుత్వ నాయకత్వంలో జరుగుతున్న కృషి, పీఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, వంటి సంక్షేమ పథకాలు ప్రయోజనాలు నాయకులు ప్రజలకు వివరించారు. బిజెపి నాయకులు కూటమి భాగస్వామ్య పక్షాన ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ విజయవంతానికి కృషి చేశారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ముకేశ్ అంబానీ



తిరుమల, జూన్ 12, మనం న్యూస్:తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ దర్శించుకున్నారు. కుమారుడు అనంత్ అంబానీ, కోడలు రాధికాతో కలిసి ఆయన శ్రీవారి శుక్రవారం వేకుజామున అభిషేక సేవలో అభిషేక సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న అంబానీ కుటుంబం సభ్యులకు టీటీడీ ఈవో ఎం.రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వయంగా ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి శ్రీవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదిస్తూ వేద మంత్రోచ్చారణల మధ్య అంబానీ కుటుంబానికి ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

## భారీ బహిరంగ సభకు
## బస్సులో బయలుదేరిన టిడిపి బృందం




తిరుపతి మే 12 మనం న్యూస్ : కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విజయోత్సవ భారీ బహిరంగ సభకు బస్సులో బయలుదేరిన తిరుపతి టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్ జ్ మునిశేఖర్ రాయల్, రజక సంఘం నాయకులు అక్కినపల్లి లక్ష్మయ్య టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం వీరి ఆధ్వర్యంలో తిరుపతి నుంచి 33, 34, 45వ వార్డు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి బస్సు వద్ద బ్యానర్లు పట్టుకుని జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ జై చంద్రబాబు జై తెలుగుదేశం అంటూ విజయోత్సవ మహాసభను విజయవంతం చేద్దామంటూ నినాదాలతో బయలుదేరారు ఈ కార్యక్రమంలో సత్తు మధుసూదన్ యాదవ్ , మహా నాయకురాలు సుజాత, సుబ్బు, సురేష్ 33, 34, 45వ వార్డు నాయకులు కార్యకర్తలు కలసి బస్సులో బయలుదేరి వెల్లి మహా సభను విజయవంతం చేశారు

## కేంద్ర సాయాన్ని, ప్రధాని మోదీ చేయూతను మరువలేం

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు పెట్టారు. మేం కుంగిపోకుండా, వెనకడుగు వేయకుండా పనిచేసి ప్రజల కోసం నిలబడ్డాం. రాష్ట్ర దుస్థితిని చూసి భయపడకుండా 7 శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు తెలియచేసాం. ప్రజలు చూపిన విజ్ఞతతో డబుల్ ఇంజన్ సర్కార్ గెలిచింది. రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజలు విజ్ఞత చూపారు. ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టాం. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### గత ప్రభుత్వంలో ఎన్నో అవకాశాలను పోగొట్టుకున్నాం

"2019-24 మధ్య కాలంలో ఐదేళ్ల పాటు ఏపీ అవకాశాల్ని పోగొట్టుకుంది. విధ్వంసాన్ని సరి చేసేందుకు ఒక్కో అడుగూ ముందుకు వేస్తున్నాం. ప్రజల సేవకు పునరంకితం కావడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహించుకుంటున్నాం. విమర్శలకు ఆధారాలతో సహా సమాధానం చెప్పే గుండె ధైర్యం ఎన్డీఏ ప్రభుత్వానికి ఉంది. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. ఇచ్చినట్టే పాలన అందిస్తున్నాం. సూపర్ సిక్స్ తో పాటు మేనిఫెస్టోలో హామీల అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని సాధించాం. ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ.65 వేల కోట్ల పెన్షన్లు, తల్లికి వందనం ద్వారా చిన్నారులకు చదువు చెప్పిస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా 71 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించాం. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి రూ.20 వేలు ప్రతీ రైతుకూ అందించాం. 24 గంటల్లోనే ధాన్యం కొనుగోళ్ల డబ్బులు చెల్లిస్తున్నాం. గీత కార్మికులు, వడ్డెర్లు, అర్చకులు, ఇమామ్ లు, మౌజన్లు ఇలా అందరినీ గుర్తుపెట్టుకుని మరీ సంక్షేమం అందిస్తున్నాం. ఎస్సీ,ఎస్టీ, బీసీల సహా అందరికీ సబ్సిడీపై సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. పీ4 ద్వారా సమాజంలో జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. విద్య వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ సంజీవని ప్రాజెక్టు చేపట్టాం. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది టీచర్ పోస్టుల భర్తీతో పాటు 5757 మంది కానిస్టేబుళ్లను కూడా నియమించాం. ఉద్యోగులకు 23 నెలల్లో రూ.21 వేల కోట్ల బకాయిలు చెల్లించాం. అప్పులు చేసే వ్యక్తికి, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన వ్యక్తికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదు. ఎమ్మార్వో ఆఫీసు, ఆస్పత్రి, మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టుకు పెట్టారు. యావత్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన వ్యక్తికి రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత ఉందా..? మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలు ఆట ఆడిన వ్యక్తులకు ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను, అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. గత పాలకుల హయాంలో పెట్టుబడి దారులు రాష్ట్రం నుంచి పారిపోయారు. మళ్లీ ఏపీ బ్రాండ్ పునరుద్ధరించి పెట్టుబడుల్ని, ప్రాజెక్టుల్ని సాధిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నాం. వివిధ పారిశ్రామిక పాలసీల ద్వారా పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని కల్పించాం... అందుకే పెట్టుబడులు వస్తున్నాయి. కేవలం 36 రోజుల్లోనే రాయలసీమలోని పుట్టపర్తికి 5వ జనరేషన్ ఫైటర్ జెట్ యుద్ధ విమాన ప్రాజెక్టుకు అనుమతులిచ్చాం. రాయలసీమ ఇక హార్టీ కల్చర్ హబ్. ఇక్కడికే స్పేస్, డ్రోన్, డిఫెన్సు పరిశ్రమలు వస్తున్నాయి. తిరుపతి జిల్లాలో రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ తయారీ పరిశ్రమ ఏర్పాటు అవుతోంది. కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు గని నుంచి తవ్వకాలు ప్రారంభం అవుతాయి. గత పాలకులు చేసిన విధ్వంసం నుంచి ఇప్పుడు రాష్ట్రాన్ని నిలబడుతున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ అందించాం. ఏపీని అగ్రస్థానంలో... అందరికీ ఆదర్శంగా నిలిపేందుకు అంతా కలిసి కృషి చేయాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు.

## ఎన్డీఏతో వికాసం - గొడ్డలి పార్టీతో విధ్వంసం

వంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేయడంతో పాటు మహిళల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం, నిత్య అన్నదానం వంటి కార్యక్రమాలు ప్రారంభించారని కొనియాడారు.ప్రస్తుత రాజకీయాల్లో చంద్రబాబు నాయుడు ని విరాట్ కోహ్లీతో పోల్చిన లోకేష్, బౌలర్లు మారినా బ్యాట్స్‌మన్ ఒకరే అన్నట్లుగా అభివృద్ధి రాజకీయాల్లో చంద్రబాబుకి ప్రత్యామ్నాయం లేదన్నారు. బిందు సేద్యం, హంద్రీ-నీవా, సుజల స్రవంతి వంటి కార్యక్రమాల ద్వారా రాయలసీమను అభివృద్ధి పథంలో నడిపించారని, ఇప్పుడు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో "మిషన్రాయలసీమ" ప్రారంభించబోతున్నారని తెలిపారు.

2019-2024 మధ్య రాష్ట్రంలో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, అమర్‌నాథ్ గౌడ్, డాక్టర్ సుధాకర్, సుబ్రహ్మణ్యం, మిస్బా కుటుంబం వంటి సంఘటనలను ఉదాహరణగా పేర్కొంటూ, గత ప్రభుత్వ పాలనలో జరిగిన అన్యాయాలను ప్రజలు మరవలేదన్నారు. "వై నాట్ 175" అన్నవారికి ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేస్తూ తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు.ప్రస్తుతం కొందరు "రప రప" అంటూ హెచ్చరికలు చేస్తున్నారని, చట్టవ్యతిరేక చర్యలను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల్లో వెనుకడుగు వేయలేదన్నారు.వృద్ధులకు రూ.4,000 పెన్షన్, వికలాంగులకు రూ.6,000, మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 పెన్షన్ అందిస్తున్నామని చెప్పారు

## కేంద్రం సహకారంతో 14 లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రఅభివృద్ధికి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచం ఆశ్చర్యపోయేలా పెట్టుబడులు వచ్చాయని, ఇందులో భాగంగా సుమారు రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ప్రపంచంలో ఏ మల్టీ నేషనల్ కంపెనీ కూడా తన స్వదేశంలో తప్ప మిగిలిన ఏ దేశాల్లోనూ పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేదని ఇందుకు భిన్నంగా విశాఖపట్నంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. ప్రపంచంలో స్టీల్ ప్లాంట్లలో మొదటి రెండు స్థానాల్లో గల ఆర్సినల్, నిబ్బాన్ స్టీల్ జాయింట్ వెంచర్ తో సుమారు లక్ష కోట్లు పెట్టుబడితో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల స్టీల్ ప్లాంట్ త్వరలో రానున్నదని తెలిపారు. ప్రపంచానికే ఆదర్శంగా ఉంటూ సుమారు 2 లక్షల కోట్ల రూపాయలతో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో రెన్యువల్ ఎనర్జీ క్యాపిటల్ గా నిలవనున్నదన్నారు. దీని ద్వారా క్రూడ్ ఆయిల్ పై ఆధారపడి పరిస్థితి మారుతుంది అన్నారు. దేశ రక్షణ రంగంలో భాగంగా ఫైటర్ జెట్ నిర్మాణ సంస్థను రాయలసీమకు తీసుకురావడం జరిగిందన్నారు. ఇటీవల నిర్వహించిన నీతి ఆయోగ్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన్ననలు పొందారని తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు భుజం, భుజం కలిపి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేశారన్నారు. గతంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఆపదలో ఉన్న సమయంలో ప్రధానమంత్రి వాజ్ పాయి, చంద్రబాబు నాయుడు నేతృత్వంలో స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నామని, క్యాపిటల్ ఇన్ఫ్యూషన్, ఈక్విటీ ఇన్ఫ్యూషన్ చేశారని, రివైవల్ ప్యాకేజ్ ఇచ్చారని తెలిపారు. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మరణించిన కాంట్రాక్టు ఉద్యోగి కుటుంబ సభ్యులకు పెర్మనెంట్ ఉద్యోగం అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.



## బంగారు తిరుచ్చి పై ఊరేగిన పద్మావతి దేవి

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ముందుగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. సాయంత్రం అమ్మవారిని శోభాయమానంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చి తిరువీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని కర్పూర నీరాజనాలు అందజేశారు.

## గుర్తింపు లేని పాఠశాలలపైవిద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.

● బద్దె భాను ప్రకాష్

పీలేరు జూన్ 12మనం న్యూస్:పీ లేరు పట్టణంలో విచ్చలవిడిగా తప్పుడు పేర్లతో విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేసి అడ్మిషన్ చేస్తున్న ప్రైవేట్ పాఠశాల యజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని బద్దే భాను ప్రకాష్ డిమాండ్ చేశారు. పట్టణంలో మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలకుతొత్తుగాపనిచేస్తూ పట్టణంలో కొన్ని ప్రైవేటు పాఠశాల కి ఎలాంటి గుర్తింపు లేకపోయినా కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మండల విద్యాశాఖ అధికారులు ప్రవేట్ పాఠశాల యాజమాన్యం వ్యాపారమే దీటుగా పాఠశాలలోనే బుక్స్ యూనిఫామ్ బ్యాగులు పేర్లతో వేల రూపాయలు దోచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## దేవలవారిపల్లె "కేత్ బచావోఅభియాన్" కార్యక్రమం.



పీలేరు జూన్ 12మనం న్యూస్ :కృషి విజ్ఞాన కేంద్రము, కలికిరి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి సూచనల మేరకు పీలేరు మండలం అగ్రహారంలో "కేత్ బచావో అభియాన్" కార్యక్రమాన్నిశుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. రూపేష్ కుమార్ రెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి వారు మాట్లాడుతూ రైతులకు నేల సంరక్షణకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు,జీవ శిలీంద్రనాశినులను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అలాగే భూసార పరీక్షల ప్రాముఖ్యత వేరుశెనగ విత్తనోత్పత్తి గురించి వివరించారు. రైతులు విత్తనోత్పత్తి కార్యక్రమాలలో పాల్గొని శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా విత్తన నాణ్యతను మెరుగుపరచి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.వ్యవసాయ సహాయ సంచాలకులు కరుణాకర్రెడ్డిమాట్లాడుతూలోతు దుక్కులు, విత్తన శుద్ధి, కంచె పంటలు, పంట మార్పిడి సమగ్ర సస్యరక్షణ చర్యల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని, పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే APAIMS 2.0 ద్వారా యూరియా సరఫరా జరుగుతుందని తెలియజేశారు. సోమశేఖర్ బాబు, శాస్త్రవేత్తకృషి విజ్ఞాన కేంద్రం మాట్లాడుతూ పంటలలో నెల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి తెలిపారు. ముఖ్యంగా మొదలు కుళ్ళు, వేరుకుళ్ళు, కాండం కుళ్ళు మరియు విల్ట్ సమస్యల గురించి క్షుణ్ణంగా వివరించారు. మండల వ్యవసాయ అధికారిరమాదేవి మాట్లాడుతూ మండలంలో రైతులకు అమలవుతున్న ప్రధాన వ్యవసాయ పథకాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు నీరజ మరియు రైతులు పాల్గొన్నారు.

## బిఎల్ వోల రాతపరీక్షను పరిశీలించిన ఆర్డీవో నారాయణరెడ్డి.


పీలేరు జూన్ 12మనం న్యూస్: స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ (SIR) ప్రక్రియపై గతంలో జరిగిన శిక్షణ తరగతులలో బోధించిన అంశాలను బిఎల్ఓ లు ఏ మేరకు అవగాహన చేసుకున్నారో మదింపు చేసుకోవడానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం జూనియర్ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు.పీలేరు ఆర్డిఓ శివ నారాయణ రెడ్డి నియోజకవర్గం తహసీల్దారులు పరిశీలించారు.

## బి.ఎన్ కండ్రిగ లో వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన ర్యాలీ.




బుచ్చినాయుడు కండ్రిగ,జూన్ 12,మనం న్యూస్:సత్యవేడు నియోజకవర్గ ఇంచార్జ్ నూకతోటి రాజేష్ నాయకత్వంలోసత్యవేడు పరిశీలకులు శ్రీమంత్ రెడ్డి నేత్రుత్వం లో మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు పర్యవేక్షణలో,అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు, వేలాది కార్యకర్తలతో కలిసివెన్నుపోటుకు రెండేళ్లు" అనే నిరసన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ ప్రజలకు ఇచ్చిన హామీలను మోసం చేసిన కూటమి పాలనపైతీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.ప్రజల ఆశలను ద్రోహం చేసిన ఈ ప్రభుత్వానికితగిన బుద్ధి చెప్పే సమయం దగ్గరపడిందని హెచ్చరించారు. కార్యక్రమం లో అజయ్ రెడ్డి, గురునాథం, జయచంద్ర, వేంకటాద్రి, మండల నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## రాయలసీమ సేవా సమితి వృద్ధాశ్రయం లో పేదలకు కళ్లద్దాలు పంపిణీ



కార్వేటినగరం మండలం రాస్ వృద్ధాశ్రమం నందు హెల్ప్ ఏజ్ ఇండియా వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఆవుల రామిరెడ్డి గారి భార్య ఆవుల వరలక్ష్మి కుమారులు అర్నిధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, 160 మందికి కంటి స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించి కంటి అద్దాలు ఉచితముగాఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు బాలాజీ రెడ్డి, వెంకటేశు, మరియు భారతి ప్రకాష్, స్వాతి, శాంతి ,బాలకృష్ణ, నిర్వాహకుడు ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగింది



## 28న పల్స్ ఫోలియో విజయవంతం చేయండి

● డియంఅండ్ హెచ్ఒ

చిత్తూరు, జూలై 12 మనం న్యూస్ :జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గారు ఈరోజు లైన్ డిపార్ట్మెంట్స్ తో ఈనెల 28వ తారీఖున జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమం పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్ష వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్ రెడ్డి, డి ఐ ఓ డాక్టర్ హనుమంతరావు సంయుక్త ఆధ్వర్యంలో రాబోవు పల్స్ పోలియో కార్యక్రమం నందు0-5 సం"ల పిల్లల మొత్తం: 1,65,203 మంది కి 119 రూట్ల ద్వారా 4842 మంది బూతు కోఆర్డినేటర్ల ద్వారా 11000 పోలియో వయలస్తో 3 డివిషనల్ ఆఫీసర్ల ద్వారా 8 మంది కోర్టు ఆఫీసర్స్ తో మానిటర్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున 0-5 సం"ల పిల్లలందరికీ తప్పనిసరిగా రాబోవు 28వ తారీఖున అదనంగా పల్స్ పోలియో వేయాలని,ఇందుకు కావలసిన కార్యాచరణ ప్రణాళికను తయారుచేసి , సిబ్బంది లభ్యత, వ్యాక్సిన్ కారియర్లు, స్టోరేజ్ కెపాసిటీ, హై రిస్క్ ఏరియాల ఐడెంటిఫికేషన్, ట్రాన్స్పోర్టేషన్, మొదలగు అన్ని విషయాలపై సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం లో మొదటి రోజు బూత్ యాక్టివిటీ, రెండవ మూడవరోజు ఇంటింటి డోర్ మార్కింగ్ తో నిర్వహించబడును. కావున తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ కార్యక్రమం ను ఉపయోగించుకునేటట్లు ముందుగానే అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ కార్యక్రమం పై ఈనెల 19 న మండల టాస్క్ ఫోర్స్ కమిటీ నిర్వహించాలన్నారు.22న రూట్ అధికారులకు డివిజనల్ స్థాయిలో ట్రైనింగ్ఇవ్వాలన్నారు.24నుంచి26వరకు ఇంటింటి అవగాహన టామ్ టామ్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ అధికారులు పకడ్బందీగా నిర్వహించి నూరు శాతం విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట ప్రసాద్, డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ గిరి, డాక్టర్ అనూష , డాక్టర్ ప్రవీణ, డాక్టర్ నవీన్ తేజ్ రాయల్, ప్రసాద్,రాజేంద్రప్రసాద్,డి ఐ ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, సూపరింటెండెంట్లు రమేష్, ముని చెంగల్రాయులు, ఏవిఎస్వో రాధాకృష్ణ, ఇన్స్పెక్టర్ ప్రసాద్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అమ్మవారి సేవలో ఏపీ హైకోర్టు సిజే జస్టిస్ లీసా గిల్



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద టీటీడీ జేఈవో శరత్, డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, సూపరింటెండెంట్లు రమేష్, ముని చెంగల్రాయులు, ఏవిఎస్వో రాధాకృష్ణ, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్

● శ్రీ కపిలేశ్వర స్వామిని దర్శించుకున్న సీజే



తిరుపతి(టిటిడి), జూన్ 12, మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ శుక్రవారం తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు.ముందుగా ఆలయానికి విచ్చేసిన గౌరవ ప్రధాన న్యాయమూర్తికి టీటీడీ జేఈవో డా. ఎ. శరత్,ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.శ్రీ కపిలేశ్వర స్వామివారిని దర్శించుకున్న సీజేఅంతకుముందు జస్టిస్ లీసా గిల్ తిరుపతిలోని శ్రీ కపిలేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయానికి చేరుకోగానే సీజేకు టీటీడీ జేఈవో డా. ఎ. శరత్, ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, శ్రీమతి నాగరత్న, విజిఓ గిరిధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కూటమి సభకు తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు.



శ్రీకాళహస్తి, జూన్ 12,మనం న్యూస్. కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని.. తిరుపతిలోని దామినేడులో 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' నినాదంతో నిర్వహించిన భారీ బహిరంగ సభకు శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,కూటమి అగ్రనేతల సమక్షంలో. ప్రజా తీర్పుకు అద్దం పడుతూ జనసంద్రంగా మారిన ఈ చారిత్రాత్మక సభలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## స్విమ్స్- శ్రీ పద్మావతి మహిళా వైద్యకళాశాలలో

# రాష్ట్ర స్థాయి హయగ్రీవ 2026 క్విజ్ పోటీలు



తిరుపతి జూన్12 మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఫిజియాలజీ విభాగం ఆధ్వర్యంలో 7వ రాష్ట్రస్థాయి హయగ్రీవ - 2026 క్విజ్ను శుక్రవారం స్విమ్స్ శ్రీ పద్మావతి వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీ-1 నందు నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు,ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్, డీన్ డా॥ అలోక్ సచన్ , ఫిజియాలజీ విభాగాధిపతి డా॥ శరణ్ బి సింగ్, ఫార్మాకాలజీ విభాగాధిపతి డా॥ ఉమా మహేశ్వర రావు సంయుక్తంగా జ్యోతిని వెలిగించి క్విజ్నుప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు యం.బి.బి.ఎస్. వైద్యకళాశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్విజ్ కార్యక్రమాలు మన స్విమ్స్ శ్రీ పద్మావతి వైద్యకళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్విజ్ వైద్య విద్యార్థులకు ఉన్నటువంటి విజ్ఞానాన్ని పెంపొందించుటకు దోహదపడుతుందన్నారు. ఫిజియాలజి విభాగం వారు గత 7 సం॥ల నుండి హయగ్రీవ క్విజ్ను నిర్వహిస్తూ విద్యార్థుల యొక్క నైపుణ్యంను పెంపొందించే విధంగా కృషి చేస్తున్నారని తెలియజేశారు. వృత్తిపరమైన మెలకువలు తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగకరమైనది పేర్కొన్నారు. ఫిజియాలజి విభాగాధిపతి డా॥ శరణ్ బి సింగ్ మాట్లాడుతూ స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఫిజియాలజి విభాగం ఆధ్వర్యంలో హయగ్రీవ క్విజ్ కాంపిటీషన్ ను నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలోని వైద్య విద్యార్థులకు వైద్య శాస్త్రం పై మక్కువ వున్న వారి సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా ఈ క్విజ్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్విజ్లో పాల్గొన్న వైద్యకళాశాలు : 1. శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల, స్విమ్స్- తిరుపతి, 2. శ్రీ వేంకటేశ్వర మెడికల్ కళాశాల, తిరుపతి, 3. శ్రీ బాలాజీ మెడికల్ కళాశాల రిసెర్చ్, ఇన్స్టిట్యూట్, రేణిగుంట, 4. ఎయిమ్స్, నాగపూర్, మహారాష్ట్ర, 5. వైదేహి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్, బెంగుళూరు, 6. నారాయణ మెడికల్ కళాశాల, నెల్లూరు 6 కళాశాలల నుండి పాల్గొన్న 33 మంది విద్యార్థిని, విద్యార్థులతో 11 టీమ్లగా విభజించి క్విజ్ కాంపిటీషన్ను నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ నందు ప్రథమ స్థానంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల, స్విమ్స్ దక్షిత చాంగ్, కౌసల్య హరిణి, టి.ఎస్. లసిత రెడ్డి, ద్వితియ స్థానంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల, స్విమ్స్ ఆరాధ్య జా, గంగా చెక్కి విటిల్, ఉష శ్రీ తృతీయ స్థానంలో నారాయణ మెడికల్ కళాశాల, నెల్లూరు పోలంరాజు సాయి అనన్య, బాలమురళి దర్శన్, ఎం. గురు వికాశ్, నాలుగోవ స్థానంలో శ్రీ వేంకటేశ్వర మెడికల్ కళాశాల, తిరుపతి ఆలుగంటి మౌనిక, దొమ్మలపాటి దేవేని లక్ష్మి వెంగమ్మ, బాలాజీ లు పోటీలలో గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు డా॥ శరణ్ బి సింగ్, డా॥ ఉమ మహేశ్వర రావు, డా॥ శర్వాణి, డా॥చంద్రశేఖర్ చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజియాలజీ ప్రొఫెసర్ డా॥ శర్వాణి, డా॥ శ్రీకాంత్, డా॥ హిమజ, డా॥ సునీత,డా॥ మోనిక విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు స్వాగతం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్.



శ్రీకాళహస్తి, జూన్ 12,మనం న్యూస్. కూటమి ప్రభుత్వ రెండేళ్ల ప్రగతి ప్రస్థాన విజయోత్సవ బహిరంగ సభలో పాల్గొనేందుకు తిరుపతి దామినేడుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి తిరుపతి విమానాశ్రయంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, అభిమానులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో ప్రదోషకాల పూజ



పూతలపట్టు జూన్ 12 మనం న్యూస్ శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన మణికంఠేశ్వర స్వామి ఆలయము నందు శుక్రవారంసాయంత్రం ప్రదోషకాల పూజ జరిగింది ఇందులో భాగంగ వైభవంగా స్వామివారి మూలవిరాట్ నందీశ్వరుడుకి ఏకకాలంలో ప్రత్యేక అభిషేకములు, ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ప్రముఖ పాల్గొన్న పారిశ్రామికవేత్త ముకేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ.



శ్రీకాళహస్తి, జూన్ 12,మనం న్యూస్.ప్రముఖ పాల్గొన్న పారిశ్రామికవేత్త ముకేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ శుక్రవారం శివయ్య సేవలో పాల్గొన్నారు. ముందుగా వారికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆలయఅధికారులు బృందంతో కలిసి ఘనస్వాగతం పలికి, రాహుకేతు పూజలు మ అమ్మవారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా వారితో శ్రీకాళహస్తి క్షేత్ర అభివృద్ధిపై, అంతర్జాతీయ కథనాల్లో మన ఆలయ ప్రగతి గురించి వచ్చిన వార్తలపై సుదీర్ఘంగా చర్చించారు. వేల ఏళ్ల చరిత్ర గల గుడిమల్లం పరశురామేశ్వర ఆలయ విశిష్టతను కూడా వారికి వివరించారు.ఆలయాల అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేసిన అనంత్ అంబానీ రాబోయే మహాశివరాత్రి ఉత్సవాల నాటికి శ్రీకాళహస్తి, గుడిమల్లం ఆలయాల అభివృద్ధి పనులకు తన వంతుగా నిధులు, పూర్తి సహకారాన్ని అందిస్తానని మాట ఇవ్వడం ఎంతో సంతోషాన్నిచ్చిందని



## కుప్పం ఏరియా హాస్పిటల్లో మోకాలు మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

కుప్పం, జూన్ 11మనం న్యూస్: కుప్పం పట్టణంలోని ఏరియా హాస్పిటల్లో ఓ వృద్ధ మహిళకు విజయవంతంగా మోకాలు మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించినట్లు ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ విజయ కుమారి తెలిపారు. కుప్పం మండలం పెద్దబంగారునత్తం గ్రామానికి చెందిన 55 ఏళ్ల శ్రీమతి సాలమ్మ చాలా కాలంగా మోకాలి నొప్పితో బాధపడుతూ కుప్పం ఏరియా హాస్పిటల్ లో ఆర్థోపెడిక్స్ డాక్టర్ .క్రాంతి కుమార్ ని సంప్రదించినట్టు తెలిపారు. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి మోకాలు మార్పిడి అవసరమని గుర్తించినట్టు తెలిపారు. ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ క్రాంతికుమార్ మోకాలు మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల ఆరవ తేది శనివారం శస్త్ర చికిత్స చేసి, మూడు రోజుల తర్వాత రోగిని డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపినట్టు తెలిపారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్సను విజయవంతంగా ముగించిన ఆర్థో నిపుణులు డాక్టర్ క్రాంతి, డాక్టర్ సాహిల్, అనస్థీసియా బృందం డాక్టర్ సిద్ధేశ్వర్, డాక్టర్ పూజితతో పాటు ఆస్పత్రి సిబ్బందిని సహచర వైద్యులు అభినందించారు. వీల్ చైర్ లో వచ్చిన రోగి నడుచుకుని ఇంటికి వెళ్లడం చాలా సంతోషం అని కుటుంబ సభ్యులు వైద్యులకు, ఆస్పత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపిఏఐఎంఎస్ విధానం లో రైతులకు యూరియా,డిఎపి ఎరువుల విక్రయాలు

● శాంతిపురం మండల వ్యవసాయాధికారి పద్మజ

శాంతిపురం మండలం జూన్ 12 మనం న్యూస్:ఖీ ఫ్ 2026 సీజను నుండి రైతులకు యూరియా, డిఎపి ఎరువుల విక్రయాలు ఏపిఏఐఎంఎస్ విధానం లో రైతు సేవా కేంద్రాల పరిధిలోను మరియు ఎరువుల దుకాణాల ద్వారా జరుపబడుతుంది అని శాంతిపురం మండల వ్యవసాయాధికారి పద్మజ తెలిపారు.ఈ పంట బుకింగ్ నమోదైన రైతుల వివరాలను రైతు సేవా కేంద్ర సిబ్బంది తమ ఏపిఏఐఎంఎస్ పోర్టల్ లాగిన్ ద్వారా అవసరమైన సవరణలు చేస్తున్నారు. క్రొత్త ఆన్లైన్ విధాను ద్వారా యూరియా, డిఎపి పంపిణీ గురించి రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.రైతులు తమ సర్వే నెంబర్లలో సాగు చేసిన, చేయబోయే పంటల వివరాలు నమోదు చేసుకున్నట్లయితే ఆ పంట విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకొని యూరియ, డిఎపి ఎరువులు కేటాయించి దశల వారగా పంపిణీ చేయబడుతుంది అని తెలిపారు.కావున రైతులు తప్పక వారు సాగు చేసిన పంటల ను రైతు సేవా కేంద్ర సిబ్బంది వద్ద నమోదు చేసు కున్నట్లయితే మాత్రమే యూరియా, డిఎపి పొందగలరు. క్రొత్త విధానాన్ని రైతులు అర్థం చేసుకొని సహకరించగలరని రైతులకు కోరారు.

## భారీ బహిరంగ సభకు బస్సులో బయలుదేరిన టిడిపి బృందం

తిరుపతి మే 12 మనం న్యూస్ : కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విజయోత్సవ భారీ బహిరంగ సభకు బస్సులో బయలుదేరిన తిరుపతి టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్ జ్ మునిశేఖర్ రాయల్, రజక సంఘం నాయకులు అక్కినపల్లి లక్ష్మయ్య టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం వీరి ఆధ్వర్యంలో తిరుపతి నుంచి 33, 34, 45వ వార్డు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి బస్సు వద్ద బ్యానర్లు పట్టుకుని జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ జై చంద్రబాబు జై తెలుగుదేశం అంటూ విజయోత్సవ మహాసభను విజయవంతం చేద్దామంటూ

# తిరుపతి మటన్ మార్కెట్లో మున్సిపల్ సిబ్బంది తనిఖీలు!

● కుళ్ళిన తలకాయ మాంసం స్వాధీనం.!

తిరుపతి ( మనం న్యూస్ ):మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఆధ్వర్యంలో తిరుపతి పి పి చావడి కసాయి మార్కెట్ లో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు.. నిర్వహించారు..ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి..పాచిపోయి, కుళ్ళి , దుర్వాసన వస్తున్న సుమారు 1,000 కిలోల మేక, గొర్రె, తలలు,కాళ్లు,మున్సిపల్ హెల్త్ సిబ్బంది.స్వాధీనం చేసుకున్నారు..తిరుపతి పి.పి. చావడి మటన్ మార్కెట్ కేంద్రంగా జరుగుతున్న కుళ్లిన మేక, గొర్రె తలలు, కాళ్ల సరఫరా ఉదంతంపై తిరుపతిలో కలకలం: చెన్నై, హైదరాబాద్ నుంచి 'కుళ్లిన తలకాయ మాంసం' దిగుమతి.. ప్రముఖ మెస్లకు సరఫరా!ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో మరోసారి నిల్వ ఉంచిన మాంసం కలకలం రేపింది. నగరంలోని ప్రముఖ 'పి.పి. చావడి మటన్ మార్కెట్' వేదికగా పెద్ద ఎత్తున సాగుతున్న కుళ్లిన మాంసం నెట్వర్క్ను ఫుడ్ సేఫ్టీ అధికారులు రట్టు చేశారు. చెన్నై, హైదరాబాద్ మహానగరాల్లో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన, పాచిపోయిన మేక, గొర్రె తలలు, కాళ్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరుపతికి తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.సుమారు 1000 కిలోల (ఒక టన్ను) బరువున్న ఈ పాచిపోయిన, కుళ్లుబట్టి తీవ్ర దుర్వాసన వస్తున్న మాంసాన్ని నగరంలోని పలు హోటళ్లు, మెస్లకు సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ముఖ్యంగా నగరంలో



నిత్యం వందలాది మంది భోజనం చేసే మెస్లకు..హోటళ్లకు ఈ నాసిరకం, ప్రమాదకరమైన తలకాయ మాంసం, పాయా (కాళ్లు) సరఫరా అవుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

చెన్నై, హైదరాబాద్ లింకులు.. ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలుౌటో నగరాల్లో విక్రయించకుండా నిల్వ ఉంచిన వ్యర్థాలను, గడువు ముగిసిన మాంసాన్ని రసాయనాలు చల్లి తిరుపతి మార్కెట్కు తరలిస్తున్నట్లు అధికారులకు పక్కా సమాచారం అందింది. దీనిపై రంగంలోకి దిగిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు పి.పి. చావడి మార్కెట్తో పాటు సదరు హోటళ్ల స్టోరేజ్ రూముల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఫ్రీజర్లలో ఎటువంటి లేబుళ్లు, తయారీ తేదీలు లేకుండా కుళ్లిపోయి, రంగు మారిన స్థితిలో ఉన్న తలలు, కాళ్లను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు ఈ నమూనాలను సేకరించి తదుపరి పరీక్షల నిమిత్తం ల్యాబ్కు పంపించారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులకు భారీ జరిమానాలు విధించడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

### ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

ఇటువంటి కుళ్లిన, బ్యాక్టీరియా (సాల్మోనెల్లా, ఈ-కోలి) చేరిన మాంసాన్ని తినడం వల్ల తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, గ్యాస్ట్రోఎంటరైటిస్ వంటి జీర్ణకోశ వ్యాధులు వస్తాయని, ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో నగర ప్రజలు, పర్యాటకులు హోటళ్లలో తలకాయ కూర, పాయా సూప్ వంటి వంటకాలకు దూరంగా ఉండాలని, నమ్మకమైన ప్రదేశాల్లో స్వయంగా చూసి కొనుగోలు చేసుకోవడమే సురక్షితమని అధికారులు సూచిస్తున్నారు.